జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 7 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



# కల్తీ మద్యం ముఠా అరెస్టు



**నల్లగొండ జిల్లా చండూరు ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** చండూరు నాంపల్లి కనగల్ మండలాలలో నీఅక్రమంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా ని అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీసులు : జిల్లా ఎస్.పి. శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఐదుగురు నిందితులు అరెస్ట్ : వీరి వద్ద నుండి (దాదాపు 25 లక్షల విలువ గల) 600 లీటర్ల స్పిరిట్ మరియు అక్రమంగా తయారు చేసిన 660 లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం. 1. సి ఆర్ నెంబర్:44/2025 యు/ ఎస్ 34 (ఏ), 37 (ఏ) టీఎస్ ఈఏ ఆఫ్ నాంపల్లి పి.ఎస్2. సి



# ప్రజారంజక పాలకుడు...
# శ్రీరాముడు

## - అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం
## - శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

చిట్యాల ఏప్రిల్ **06**(ప్రజా జ్యోతి) శ్రీ రాముని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు చిట్యాల పట్టణంలో శివాలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణము ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ అనంతరం శ్రీ సీతారాముల దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని,ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు.రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదని,అబద్ధం ఆడలేదు.ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయమని,ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఆలయ అర్చకులు వాసుదేవ శర్మ అర్చకతత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని శ్రీరామ నామస్మరణం తో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, శివాలయం చైర్మన్ రంగ వెంకన్న, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని





# పిఏసిఎస్ కొనుగోళ్లు కేంద్రాలకు ధాన్యం తరలించి మద్దతు ధర పొందాలి


# పేదింట్లో సన్న బియ్యం సంబురం



## సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి )** : సన్న బియ్యం పథకం పేద కుటుంబాలకు వరమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో దళిత కుటుంబంతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు ఆదివారం ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేరాజగోపాల్ రెడ్డి

## శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం.. కమనీయం...



**నాంపల్లి,ఏప్రిల్,06(ప్రజా జ్యోతి):**మండలంలోని గట్లమల్లేపల్లి ,కేతపల్లి,పసునూరు, దామెర, తుమ్మలపల్లి, నాంపల్లి పట్టణంలో వివిధ గ్రామాల లో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోకంగా దాదాపు రెండు గంటల పాటు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం కనుల విందుగా... కమనీయంగా నిర్వహించారు. పలువురు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు ఉదయం నుంచి ఉపవాస దీక్షల, భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణోత్సవం ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో భాగంగా తుమ్మలపల్లిలో కోలాటం నృత్యం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ కోరికలు తీర్చాలని ప్రార్థించి, ఆశీర్వాదాలు పొందారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్ పేట బీరప్ప గుడికి నూతన పూజారి గా కుళ్ళ సిద్దులు (బయ్యా) ఎంపిక



**ఆలేరు, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):**ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామంలోని బీరప్ప గుడి ఆవరణంలో ఆదివారం జరిగిన కురుమల కులస్తుల సమావేశంలో నూతన పూజారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కుళ్ళ సిద్దులు (బయ్యా) గారిని ఏకగ్రీవంగా నూతన పూజారి గా ఎంపిక చేశారు. ఎన్నిక అనంతరం కురుమ సంఘం సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ కుళ్ళ సిద్దులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో సంతోష వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజి పూజారి కుళ్ళ సత్తయ్య, సాయిలు, మల్లయ్య, రాంనర్సయ్య, బుచ్చయ్య, సత్తయ్య, వెంకటేష్, సిద్దులు, జహంగీర్, భాస్కర్, శ్రీనివాస్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## శాయిగూడెంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆలేరు, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఆలేరు మండలం శాయిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరి మహేందర్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పేదల అభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. పార్టీని గ్రామ స్థాయిలో బలపరచడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలంటూ పిలుపునిచ్చా రు.ఈ వేడుకల్లో శాయిగూడెం మాజీ వార్డ్ మెంబర్ బైరి నర్సయ్య గౌడ్, గ్రామ ప్రధాన కార్యదర్శి కుండె గణేష్, బీజేవైఎం అధ్యక్షుడు చింతకింది శ్రీధర్, గ్రామ కార్యదర్శి ప్యారపు శివకుమార్, బీమగాని సంపత్, బుగ్గ మల్లేష్, లవన్ కుమార్, రాజు, కట్టగొమ్మల మధుకర్ రెడ్డి, దినేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆలేరు, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):**భారతీయ జనతా పార్టీ (బిజెపి)ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆలేరు పట్టణంలోని బీజేపీ కార్యాల యం ఎదుట పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ గారి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్డెమాను నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు జహంగీర్, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, జిల్లా నాయకులు సముద్రాల శ్రీనివాస్, మల్రెడ్డి నరసింహారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీకారి కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు కుడికాల మురళి, కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సుక్కరాజు, పట్టణ నాయకులు అయిలి సందీప్ గౌడ్, తోట ప్రశాంత్, జూకంటి సంపత్, కటకం వెంకటేష్, ఎలుగల వెంకటేష్, పరమణి స్వామి, కనికరం వాసు, సీనియర్ నాయకులు ఎలగందుల సురేష్, కొమురయ్య, పస్తాం ఆంజనేయులు, పాశికంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

### అల్లాహ్.. అంటూ వెలిగేత్తే చోట...

# రాములోరికి ప్రసాదాల తయారీ

**- సర్వమత సౌభ్రాతుత్వానికి ప్రతీకగా ఉట్లపల్లి మజీద్**

**- ముస్లింల గొప్పమనసుకు ఫిదా అయిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**- వారితో కలిసి వంట చేసి, పంపిణీ చేసిన వైనం**





**మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):**మేము అల్లాహ్ అంటాం... మీరు జై శ్రీరామ్ అంటారు... పిలుపు ఏదైనా.. భగవంతుడు ఒక్కడే...మతం కంటే మానవత్వం, సౌభ్రాతృత్వం, సాటివారి పట్ల ప్రేమ, అభిమానం, గౌరవం గొప్పవని నిరూపించారు మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి కి చెందిన ముస్లిం సోదరులు. శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం స్థానిక మస్జీదులో భక్తులకు పంపిణీ చేసేందుకు ముస్లింలు ప్రసాదాలను స్వయంగా వండి వార్చారు... వారి పరమత సహనం సౌభ్రాతృత్వానికి ఫిదా అయిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) గ్రామానికి చేరుకుని వారితో పాటు చేయి చేయి కలిపి వంట వండి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తమ తమ మతాచారాలను ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించే గొప్ప సాంప్రదాయం మనదేశానికే సాధ్యమన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా పరమత సహనం పాటిస్తూ ఒకరి పర్వదినాలప్పుడు మరొక మతం వారు ప్రసాదాలను అందజేయటం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా ఉట్లపల్లి ముస్లింలను పేరుపేరునా అభినందించారు. ఇలాంటి స్నేహపూర్వక సంబంధాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కోరారు. మతాలు వేరైనా మనమంతా మానవులమని, మతం కంటే మానవత్వంగొప్పదనిగుర్తించుకోవాలన్నారు. అలా ఒకరిని ఒకరు గౌరవించుకున్నప్పుడే దేశంలో ఐకమత్యం, సౌభ్రాత్రుత్వం వెల్లువిరుస్తుందన్నారు. దేశం సుభిక్షంగా ఉంటేనే ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆలేరు, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆలేరు మండలం టంగుటూరు, కొలనుపాక గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన, 45 సంవత్సరాలుగా బీజేపీ పార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశములో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబడుతున్నాయి. పేదలకు మేలు చేయడంలో మోదీ ప్రభుత్వం ముందు వరుసలో ఉంది అన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తెలంగాణ అభివృద్ధి బీజేపీ చేతిలోనే సాధ్యమని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలంటూ పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటి కారికృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బోగ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, మండల ఉపాధ్యక్షుడు మాసాపేట రాజు, నాయకులు అంకం రాజు, మిట్టపల్లి భాస్కర్, తెరల నరసింహులు, వడ్డేపల్లి కిషన్, ఆవునురి సాయినాథ్, సందీప్, ముదిగొండ సత్యనారాయణ, జూకంటి రవి, చింతకింది నాగరాజు, కట్ట అమరేందర్ రెడ్డి, శ్యామల శ్రీకాంత్, సిహెచ్ అనిల్, ఎలగందుల నాగరాజు, గౌతమ్, ఋషి, నీల అభిలాష్, జూకంటి స్వామి, చొప్పరి శేఖర్, కిషోర్, దూడల నాగేష్, జన్నె మైపాల్, దూడల ఎలేందర్, దూడల క్రాంతి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి ఆశీస్సులతో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలి

**-నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం**

**-నిడమనూరులో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..**



**నిడమనూరు, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి) :** నిడమానూరు మండలంలో వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం రామాలయాలలు భక్తులతో కిటకిటలాడాయి . ఈ సందర్భంగా మండలంలోని రాజన్నగూడెం,శాఖా పురం,పార్వతీపురం,తుమ్మడం, నిడమనూరు సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు పాల్గొని పండితుల వద్ద నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ఆశీర్వాదం తీసుకోని సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండలాల్లో,గ్రామాల్లో ప్రజలందరూ ఆ సీతారాముల వారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నారు .పాడిపంటలతో రైతులు ఆనందంగా వర్ధిల్లాలని అందుకే ప్రత్యేక పూజలు నిర్వహించాలని తెలిపారు. పలు గ్రామాలల్లో ఆలయ కమిటీ వారు చైర్మన్ అంకతి సత్యం ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా స్వామి వారి దివ్వెనలు నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని చైర్మన్ అంకతి సత్యం కోరారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యుత్ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి,ముప్పారం వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ యడవెల్లి విజయ్ కుమార్ ,మాజీ జెడ్పీటిసి రామేశ్వరి మట్టారెడ్డి, ఉట్కూరు మాజీ సర్పంచ్ విజయ్, ముంగి శివమారయ్య,కేశబోయిన జానయ్యగౌడ్,మేరెడ్డి వెంకట్ రెడ్డి,మేరెడ్డి విక్రమ్ రెడ్డి,మేరెడ్డీ వెంకట్ రాహుల్, చర్కశంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి ధర్మా రెడ్డి, జైపాల్ రెడ్డి , రాజన్న గూడెం మాజీ ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి,మజ్జిగపు దయాకర్ రెడ్డి,మండలి రవి,జంగిలి నర్సింహ దంపతులు,జంగిలి జంగిలి కోటయ్య దంపతులు,జంగిలి గంగరాజు దంపతులు,వివిధ గ్రామస్థులు మేరెడ్డి వెంకటరమణ ,పూజారీ మోహన్ శర్మ, శ్రీనివాస్ శర్మ,కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు,తదితరులు ,పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు ఫట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా మాంగల్య దారణ తంతును ఘనంగా నిర్వహించారు.అనంతరం బాలెంల కు చెందిన భక్తుడు గోటితో తీసిన బియ్యాన్ని తలంబ్రాలుగా పోశారు.మహిళలు పెద్ద ఎత్తున ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు.వివాహం కాని వారికి శీఘ్రముగా కళ్యాణం జరుగుటకు కళ్యాణ కంకణాలు అందజేశారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్ల పల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ అన్నదానం నిర్వాహకులు దేవర శెట్టి సోమయ్య,బ్రాహ్మండ్ల పల్లి దేవి దత్తు ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు,బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య,ముదిరెడ్డి లింగారెడ్డి,నూక ముత్యాలమ్మ,బ్రాహ్మండ్ల పల్లి నాగమణి,కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ,వంహంకాళి కవిత,ముదిరెడ్డి ప్రభావతి,బచ్చు నీరజ,చిల్ప అశ్విని కుమార్,సోమ శేఖర్,ఓరుగంటి కనక రత్నం,ఓరుగంటి జగదీశ్వరి,దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# కనుల పండువగా సీతారాముల కల్యాణోత్సవం

**- జైశ్రీరామ్ నామస్మరణతో మారుబోగిన కళ్యాణోత్సవ ప్రాంగణం**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి):** కోదాడలో ప్రధాన దేవాలయ మైనటువంటి కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిపారు. మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న కోదండ రామాలయ కళ్యాణం ప్రాంగణం నందు సీతారాముల కళ్యాణోత్సవం కనుల పండువగ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఉత్సవ విగ్రహాలను ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగయ్య నాలుగవతరమైన నాగు బండి రఘురామ్,సాయి ఆశ్రిత దంపతుల ఆధ్వర్యంలో స్వామివార్లను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివార్ల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు స్వామివారి కల్యాణోత్సవం లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పానకం, తీర్థప్రసాదాలను స్వీకరించారు.



# కార్మికుల హక్కుల కోసమే సిఐటియు పోరాటం

**- బీటీ రణదీవ్ వర్ధంతి సభలో డబ్బికార్ మల్లేష్**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):** కార్మికుల హక్కుల కోసం సిఐటియుపోరాడుతున్నదని సిఐటియు రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. బిటి రణదీవ్ 35 వర్ధంతి సందర్భంగా ఆది వారం పట్టణంలోని సివిల్ సప్లైగోదాం వద్ద రణదివ్ చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నాయకుడుగా, సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడిగా బీటీ రణధీవ్ కార్మికుల కోసం అనేక ఉద్యమాలు చేశారని కొనియాడారు. కార్మికులు ఐక్యంగా ఉండి సంఘంగా ఏర్పాటు చేసుకొని తమ హక్కుల కోసం ఉద్యమిం చాలన్నారు.ఎనిమిది గంటల పని దినం, శ్రమకు తగ్గ వేతనం, 50 కేజీల బరువు,కార్మికులసంక్షేమం కోసం అనేక చట్టాలు తీసుకురావడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చేందుకు ప్రభుత్వ%శీ% పై ఒత్తిడితీసుకొచ్చారన్నారు. కార్మికుల కోసమే సిఐటి యు పనిచేస్తుందని కార్మికులందరూ సిఐటియూ కు అండగానిలవాలనికోరారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం ఉద్యమిం చాలని కోరారు. బీటి రణదివ్ ఆశయ సాధన కోసం కార్మికులు ఉద్యమా లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి,సిఐటియు జిల్లా నాయకులు గుణగంటి రామచంద్రన్, సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, హమాలి వర్కర్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, బాణాల అంజన్ రావు, బాలయ్య, కోల వెంకటే శ్వర్లు, బాలకృష్ణ, మట్ట య్య, అంజయ్య, రమేష్, సైదులు తదితరులు పాల్గొ న్నారు.

# మెగా రక్తదాన శిబిరం

**45 యూనిట్లు రక్తం సేకరణ**

**గరిడేపల్లి,ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):** రక్షా బ్లడ్ బ్యాంక్ నల్గొండ వారి ప్రోత్సాహంతో కీతవారిగూడెం గ్రామ సిపిఎం పార్టీ కాంప్లెక్స్ భవన్ లో వివిఎన్ఆర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఆదివారం నిర్వహించారు.ట్రస్ట్ చైర్మన్ చెన్నగాని పురుషోత్తం,ప్రధాన కార్యదర్శి మహేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త దానం ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం లాంటిదని అన్నారు.45 మంది రక్తదానం చేయగా వారి నుంచి 45 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు.రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వాలంటీర్స్,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతా రాముల కల్యాణ మహోత్సవం



**కోదాడ టౌన్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి):** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కోదాడ మండల పరిదిలోని పలు గ్రామాలల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. మండల పరిధిలోనీ రెడ్లకుంట లో గల రామాలయంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు కల్యాణ మహోత్సవం లో ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాదినేని లీలా అప్పారావు, ఎర్నేని బాబు,మల్లెల పుల్లయ్య, కనగాల నాగేశ్వరావు, మల్లెల బ్రహ్మయ్య వేమూరి విద్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవాన్ని ఆదివారం కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం లో ఘనంగా నిర్వహించారు. పలు కల్యాణోత్సవాల్లో ముఖ్య అతిథిగా హాజరైన కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ శ్రీరాముని సిద్ధాంతాలైన ఏకపత్నీ వ్రతం, తల్లిదండ్రుల మాటలను శిరసావహించడం, ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకోవడం తదితర మంచి గుణాలను పాటిస్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని అన్నారు. శ్రీరంగాపురం, తదితర గ్రామాల్లో జరిగిన కల్యాణోత్సవాల్లో అన్నదానాలు, పులిహొూర పంపిణీ, పానకం తదితర ప్రసాదాలు భక్తులకు అందించారు. శ్రీరంగాపురం దేవాలయ ఛైర్మన్ కుర్రి గోపయ్య, వైస్ ఛైర్మన్లు చిత్తలూరి వెంకటేశ్వర్లు, శిరం శెట్టి వెంకటేశ్వర్లు, వంగవీటి శ్రీనివాసరావు, అవిరె వెంకటేశ్వర్లు, మల్లు నాగిరెడ్డి, లింగయ్య, చంద్రయ్య, బొలిశెట్టి రాము, వెంకటనారాయణ, వేమూరీ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ గుంటి రఘునాథ స్వామి ఆలయంలో కనుల పండుగగా రాములోరి కళ్యాణం

- కళ్యాణ మహొూత్సవానికి పోటెత్తిన జనం
- కళ్యాణాన్ని తిలకించి తరించిపోయిన భక్తజనం
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం
- కళ్యాణం ఘనంగా జరిపించిన వేద పండితులు పవన్ ఆచార్యులు, నల్ల చక్రవర్తుల రాఘవాచార్యులు





**కోదాడ టౌన్, ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో శ్రీ గుంటి రఘునాథ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహొూత్సవం ఆదివారం భక్తజన సందోహం లో కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించడానికి కోదాడ పరిసర ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తారు. వేద పండితులు పవనాచార్యులు నల్ల చక్రవర్తుల రాఘవాచార్యుల వేదమంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహొూత్సవాన్ని భక్తులు తిలకించి ధన్యులయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులకు దాతల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గునుగుంట్ల రంగయ్య, వే నేపల్లి శ్రీనివాసరావు, ఆధారప మధు ఈవో చలపతి సలహాదారులు ఎస్ఎస్ రావు ఉన్నారు.

## ఇరవై ఏళ్లుగా నిర్విరామంగా



**కోదాడ టౌన్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి):** కోదాడ మండలంలోని రెడ్లకుంటలో వేంచేసి ఉన్న రామాలయంలో గత ఇరవై ఏళ్లుగా ప్రతి ఏటా శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం నిర్వహించిన సీతారామ కల్యాణోత్సవంలో పలువురు భక్తులు పాల్గొని అర్చకుల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా గంగవరపు లక్ష్మణరావు ఆధ్వర్యంలోని శ్రీరామ యూత్ కమిటీ వారు కల్యాణానికి విచ్చేసిన భక్తులందరికీ పులిహోర, పానకం పంపిణీ చేశారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**చండూరు ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** చండూరు మండలంలోని కస్తాల గ్రామంలో శ్రీ శ్రీ సీతారామ కళ్యాణ వేడుకలు వేమవరపు వెంకటరమణ శర్మ వారి ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణం బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ 'శ్రీ రామ రామ రమేతి రామే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరనానే అంటూ' రామా నామ స్మరణతో మీ జీవితం పునీతం కావాలని శ్రీరాముని ఆశీస్సులు మీకు తోడు ఉండాలని సీతారాముల చల్లని ఆశీస్సులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సీతారాముల కళ్యాణము వేదమంత్రాలతో పండితులు పురోహితులు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. రామాలయ కమిటీ సభ్యులు గ్రామ దాతల సహకారంతో గ్రామ పెద్దలు గ్రామస్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.

## తల్లి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):** మండుతున్న ఎండల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు తన తల్లి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఫేయిత్ బంజారా అనాధాశ్రమ నిర్వాహకులు ధీరవత్ హ న్యా నాయక్, రమాబాయి దంపతులు. అనాధాశ్రమం నిర్వహణతో పాటు ఎన్నో సామాజిక కార్యక్రమాలతో గుర్తింపు తెచ్చుకున్న హ న్యానాయక్ తల్లి ధీరావత్ బోడమ్మ పేరు మీద చలివేంద్రం ఏర్పాటు చేయటంపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చిట్యాల ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)**భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిట్యాల పట్టణంలో కనకదుర్గ ఆలయ సెంటర్లో బిజెపి జెండా ఆవిష్కరణ చేసిన పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ అనంతరం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పేదవాడి గుండెల్లో ఉంటుంది నరేంద్ర మోడీ నాయక త్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్, చికిలం మెట్ల అశోక్,కన్నబోయిన మహాలింగం యాదవ్,పల్లె వెంకన్న,జయరాపు రామకృష్ణ,ఈదుదుల మల్లేష్, కందాటి చంద్రారెడ్డి,దామరోజు నాగరాజు,పాలకూరి వెంకటేష్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):** రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం పలు రైస్ మిల్లులను సందర్శించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఓ రైస్ మిల్లు వద్ద ధాన్యం కొనుగోలుకు నిరాకరిం చడంతో మిల్లు యజమాని తో మాట్లాడి రైతులధాన్యా న్ని కొనుగోలు చేసేలా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో ఆయకట్టులో రైతులు అత్యధికంగా సన్న రకం దాన్యాన్ని పండించా రని ధాన్యం కొనుగోలు చేయడంలో మిల్లర్లు సాకు లు చూపి నిరాకరిస్తున్నార ని ఆరోపించారు. మిల్లుల కు వద్దకు వచ్చిన ధాన్యా న్ని మిల్లర్లు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశించినా మిల్లర్లు పట్టించుకోవడం లేదన్నారు.ధాన్యంపచ్చిగా ఉన్న పచ్చ గింజలు ఉన్న, డ్రై ఉన్న కొనుగోలు చేయ డం లేదని దీనివల్ల రైతులు మిల్లుల చుట్టూ తిరుగుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా హెచ్ఎంటి రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని దీనివల్ల ఆ పంట సాగు చేసిన రైతులు దాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. అంతేకాకుండా ధాన్యం మద్దతు ధర కు 200 రూపాయలకు తగ్గించి ధర వేస్తున్నారని, వేయింగ్ కాంటాల వద్ద మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిల్లుల వద్దకు వచ్చిన ప్రతి దాన్యపు గింజను కొను గోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా నాయకులు పాధూరి గోవర్ధన తదితరులు ఉన్నారు.

# యువకులకు ఆత్మస్థైర్యం పెంచేది క్రీడలు గంగుల రాజిరెడ్డి

- మొదటి బహుమతి గంగుల రాజిరెడ్డి
- రెండవ బహుమతి క్రీడా సామాగ్రి షీల్డ్ గోదాసు

**శిరీష పృథ్వీరాజ్ ఏర్పాటు చేశారు**




**రామన్నపేట ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** రామన్నపేట మండల కేంద్రంలోఆదివారం రామన్నపేట క్రికెట్ గ్రౌండ్లో పట్టణ యువకులు ఏర్పాటుచేసిన ఆర్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గంగుల రాజిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాల న్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. యువకులు సెల్ఫోన్ గేమ్స్ లో పడి అనేక సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు నిద్ర లేక ఒంటరితనం అనేక రుగ్మతలకు బానిసై వారి ఆలోచన విధానాలు మారి మానిసిక సమస్యలు తెచ్చుకుంటున్నారు బెట్టింగ్ యాప్స్ తోని కూడా ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రతి ఒక్కరు డ్రగ్స్ కు దూరం ఉండాలని కోరారు యువకులు అధిక సంఖ్యలో క్రీడల్లో పాల్గొని ఆత్మవిశ్వాసం పెంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జింకల ప్రభాకర్ ,గోదాసు పృథ్వీరాజ్, గుత్త నర్సిరెడ్డి, మొహమ్మద్ రెహాన్, జేలా వెంకటేష్, రామిని రమేష్ ,ఎండి అక్రమ్ ,మొహమ్మద్ జమీర్ ,గరిక సత్యనారాయణ, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, మోట రమేష్ ,శ్రీకాంత్ ,ఇనాయత్ బేగ్ , శంకర్, సాయి, కృష్ణ, మజీద్ బేగ్ ,వెంకటేష్, నార్సి ముజాహిద్ , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారంజక పాలకుడు శ్రీరాముడు: ఎమ్మెల్యే వేముల వీరేశం

**- అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం**

**- శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు**





**చిట్యాల ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)** శ్రీ రాముని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు చిట్యాల పట్టణంలో శివాలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణము ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ అనంతరం శ్రీ సీతారాముల దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని,ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు.రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదని,అబద్ధం ఆడలేదు.ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయమని,ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఆలయ అర్చకులు వాసుదేవ శర్మ అర్చకతత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని శ్రీరామ నామస్మరణం తో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, శివాలయం చైర్మన్ రంగ వెంకన్న, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు,జడల చిన్న మల్లయ్య ఎద్దులపూరి కృష్ణ,తెరేటుపల్లి హనుమంతు,వనమా వెంకటేశ్వర్లు, ఇమ్మడి వెంకటేశ్వర్లు,ఎస్ కే ఇబ్రహీం, దాసరి వెంకన్న,దేశపాక రాజేష్, అమ్మరోజు మదన్, పాల్గొన్నారు

### పేరపల్లి గ్రామంలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

చిట్యాల మండలం పేరపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండగ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి వెంకటేష్ గౌడ్, చైర్మన్ బూరుగు సత్తయ్య గౌడ్, డైరెక్టర్లు బూరుగు శివ గౌడ్,అంతటి యాదగిరి గౌడ్,అంతటి నరసింహ గౌడ్,అంతటి కిరణ్,వరుకుప్పల సుందర్,అంతటి మల్లేష్ గౌడ్, గుండు నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం ముఠా అరెస్టు



**నల్లగొండ జిల్లా చండూరు ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** చండూరు నాంపల్లి కనగల్ మండలాలలో నీఅక్రమంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా ని అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీసులు : జిల్లా ఎస్.పి. శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఐదుగురు నిందితులు అరెస్ట్ : వీరి వద్ద నుండి (దాదాపు 25 లక్షల విలువ గల) 600 లీటర్ల స్పిరిట్ మరియు అక్రమంగా తయారు చేసిన 660 లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం. 1. సి ఆర్ నెంబర్:44/2025 యు/ ఎస్ 34 (ఏ), 37 (ఏ) టీఎస్ ఈఏ ఆఫ్ నాంపల్లి పి.ఎస్2. సి ఆర్ నెంబర్:6/2025 యు/ఎస్ 34 (ఏ), 37 (ఏ) టి ఎస్ ఈఏ ఆఫ్ ఎక్సైజ్ పీ ఎస్ చండూరు నిందితుల వివరాలు :ఏ-1 ఎర్రజెల్ల రమేశ్ తండ్రి కొండయ్య, వయస్సు: 45 సంవత్సరములు, కులం: కుమ్మరి, వృత్తి: వ్యవసాయం కోళ్ళ ఫారం, నివాసము: సాయి నగర్, చండూర్ గ్రామం మండలం, నల్గొండ జిల్లా. ఏ-2 శ్రీనివాస్ గౌడ్, నివాసం : బెంగుళూరు ( పరారీలో ఉన్నాడు)ఏ-3 మహమ్మద్ జానీ పాషా తండ్రి బాబు మియా, వయస్స43, వృత్తి: మటన్ వ్యాపారం, నివాసం: భగత్ సింగ్ కాలనీ, చండూర్ గ్రామం మండలంఏ-4: దోమలపల్లి యాదగిరి, నివాసం: చండూర్ గ్రామం మండలం (పరారీలో ఉన్నాడు)ఏ-5: బొమ్మరాబోయిన భార్గవ్ తండ్రి ఇజ్జం, వయస్సు: 35, కులం: ముదిరాజ్, వృత్తి : వ్యవసాయం, గ్రామం : జి. యడవెల్లి, కనగల్ మండలం ఏ-6: సాయం ఉపేంద్ర తండ్రి యాదగిరి, వయస్సు: 20, కులం: ముదిరాజ్, వృత్తి: వ్యవసాయం, నివాసం: చండూర్ గ్రామం మండలం, నల్గొండ జిల్లాఏ-7: జాల వెంకటేష్ తండ్రి ముత్యాలు, వయస్సు : 36, కులం : యాదవ్, వృత్తి: బిజినెస్, నివాసం: కస్తాల గ్రామం, చండూర్ మండలంకేసు వివరాలు చండూర్ మండల కేంద్రానికి చెందిన మహ్మద్ జానీ పాషా అనే వ్యక్తి గతంలో హైదరాబాద్ చైతన్య పురి లో మటన్ షాపులో పనిచేసేవాడు. అదే సమయంలో అక్కడికి తుర్క యంజాల్ కి చెందిన శ్రీనివాస్ తో పరిచయం ఏర్పడి అతని దగ్గర 2016 లో రెండు సంవత్సరాలు దాకా డ్రైవర్గా పని చేసే క్రమంలో అతని బామ్మర్ది అయినా బెంగుళూర్కి చెందిన శ్రీనివాస్ గౌడ్ తో పరిచయం ఏర్పడి అతను కర్నాటక రాష్ట్రం నుండి ముడి సరుకు తీసుకు వచ్చి హైదరాబాద్ శివారు లో నకిలీ మద్యం తయారు చేస్తూ 2019 సంవత్సరంలో పలు కేసులు నమోదు అయింది. గత ఆరు నెలల క్రితం కర్ణాటక చెందిన శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి జానీకి ఫోన్ చేసి రానున్న ఎలక్షన్లలో మద్యం ఎక్కువ సేల్ అయితది కావున స్థానికంగా ఏదైనా అనువైన ప్రదేశం చూపిస్తే నకిలీ మద్యం తయారు చేసి ఇస్తాను అని చెప్పి నెరస్థుల వద్ద నుండి ముందస్తుగా ఒక ఐదు లక్షలు ఇస్తే 10 లక్షలు విలువ గల మద్యం తయారు చేసి ఇస్తానని చెప్పగా,జానీ పరిచయస్తుడు అయిన ఎర్రజల్ల రమేష్, చండూర్ కి చెందిన దోమలపల్లి యాదగిరి అలియాస్ మంగలి గిరిలు కలిసి ఇట్టి విషయం గురించి తెలిపి నాంపల్లి మండలం గానుగల్లిలో ఉన్న రమేశ్ (కోళ్ళ ఫారం) దగ్గర తోటలో పెడదామని నిర్ణయించుకున్నారు. జానీ మరియు రమేష్ , యదగిరి లు కర్ణాటక చెందిన శ్రీనివాస్ గౌడ్ తో మాట్లాడి ఈ సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారంలో వారు కన్ఫర్మ్ చేసుకుని 5 డ్రమ్ముల స్పిరిట్ తీసుకువచ్చి రమేష్ తోటలో పెట్టినారు. మగ్గురు కలిసి ఎర్రజల రమేష్ మరియు మంగళి యాదగిరి తలా 2 లక్షలు వేసుకొని మొత్తం 6 లక్షల రూపాయలు శ్రీనివాస్ గౌడ్ కి యిచ్చినారు.కర్ణాటక చెందిన శ్రీనివాస్ గౌడ్ వచ్చి రాగానే నెరస్తులను వెంటనే ఒక 10 లీటర్ల క్వాంటిటీ కలిగిన 40 బిస్లెరి వాటర్ బాటిల్స్ తీసుకురమ్మని తెలుపగా నెల రోజుల క్రితం వారు 40 దాకా బిస్లరీ వాటర్ బాటిల్స్ తీసుకొచ్చి రెండు స్పిరిట్ డ్రమ్ములలో సదరు శ్రీనివాస్ గౌడ్ తెచ్చిన మూడు రకాల ఫ్లేవర్స్ దాదాపు ఒకటి మూడు లీటర్ల ఉన్నవి తీస్కోని వచ్చి అందులో కలిపి దాదాపు రెండు డ్రమ్ముల స్పిరిట్ ను కల్తీ మద్యంగా తయారు చేసి సుమారు 20 లీటర్ల పరిమాణం గల 40 బబుల్స్ లలో నింపి రెండు మూడు రోజులు అట్లా పులియ బెట్టి తర్వాత ఒక్కొక్క బబుల్ ని 10,000/- రూపాయలకి అమ్మమని చెప్పినాడు. అలా వీరు ముగ్గురు కలిసి మునుగోడ్ లో గల వైన్ షాప్లో పార్ట్నర్ అయిన జాల వెంకటేష్ ని కలిసి మద్యం సరఫరా చేస్తాము అంటే అతను ప్యాకింగ్ సరిగా లేదు ప్యాకింగ్ సరిగ్గా ఉంటే తీసుకుంటాను అని చెప్పినాడు, తర్వాత రమేశ్ వాళ్ల అత్తగారి ఊరు అయిన జి. యడవెల్లి గ్రామంలో రమేశ్ కి పరిచయం ఉన్న బొమ్మరబోయిన భార్గవ్ ను సంప్రదించగ అతడు 10000 రూపాయలు ఇచ్చి 20 లీటర్ల బబుల్స్ 4 తీసుకొని అతనికి తెలిసిన బెల్ట్ షాప్ నిర్వహకులని మద్యం సరఫరా చేస్తా అని అడిగితే వారు కూడా నిరాకరించారు. జానీ పాషా డ్రైవరు అయిన సాయం ఉపేంద్ర కు కూడా డబ్బులు ఇస్తామని మద్యం ని ఆటో లో చెప్పిన ప్లేస్ కి చేరవేయాలని చెప్పినారూ. ఈ విదంగా కల్తీ మద్యం తయారుచేసి ప్రజలకు సరఫరా చేసే క్రమలో వీరిని పట్టుకొని విచారింగా నేరం ఒప్పుకున్నారు. ఇట్టి కల్తీ మద్యం ప్రజలకు గనుక తాగినట్లయితే ప్రజలకు ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున వీరిపై నాంపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడమైనది. అదే విధంగా చండూరు మండలం దుబ్బగూడెం గ్రామంలో ఒక గుడిసెలో నెరస్తులకు సంబంధించిన 20 బబుల్స్ 400 లీటర్స్ స్వాధీన పర్చుకొని ఎక్సైజ్ చండూరు పోలీస్ వారు కేసు నమోదు చేసినారు. ఇట్టి నేరస్తులను పట్టుకోవడములో దేవరకొండ ఏ ఎస్ పి పి.మౌనిక, ఐ పీ స్ పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ సిఐ ఏ రమేశ్ బాబు గారు ఎస్సై లు మహేందర్, శివ ప్రసాద్ లు నాంపల్లి సర్కిల్ సిఐ శ్రీ రాజు గారి ఆద్వర్యములో నాంపల్లి ఎస్సై, ఎం శోభన్ బాబు గారు మరియు నాంపల్లి పోలీసు స్టేషన్ సిబ్బంది మరియు ఎక్సైజ్ పోలీస్ కలిసి సంయుక్తంగా నేరస్థులను పట్టుకోవడము జరిగినది. ఇట్టి నేరస్థులను పట్టుకోవడములో ప్రతిభ కనభర్చిన సిబ్బందిని జిల్లా ఎస్పి గారు ప్రత్యేకముగా అభినంధిచినారు.

# పిఏసిఎస్ కొనుగోళ్లు కేంద్రాలకు ధాన్యం తరలించి మద్దతు ధర పొందాలి

### - నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



**నిడమనూరు,ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి మద్దతు ధర పొందాలి అదేవిధంగా సన్న రకం ధాన్యాన్ని పిఏసిఎస్,ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని తరలించి బోనస్ రూ.500 పొందాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు.పిఏసిఎస్ ,ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు.ఆదివారం నిడమనూరు మండలకేంద్రాలోని మార్కెట్ కార్యాలయ ఆవరణలో పిఏసిఎస్ సన్న ధాన్యం కొనుగోళ్లు కేంద్రాన్ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొకటి అమలు చేస్తుందని, ఉన్నత వర్గాల వారు తిన్నట్లే పేదలకు కూడా సన్నబియ్యం ఇవ్వలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. గ్రామాలల్లో సన్న రకం ధాన్యాన్ని పిఏసిఎస్,ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు సన్నరకం వరి పండించిన రైతులకు రూ.500/- బొనస్ ఇస్తున్నామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పేర్కొన్నారు.అదేవిధంగా రైతులు దళారులకు వద్దు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సూచనల మేరకు రైతులు తేమ, చెత్త,మట్టిలేని నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం మద్దతు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యుత్ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి, నిడమానూరు పిఏసిఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య, వైస్ సురుగురు శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పీటిసి రామేశ్వరి మట్టారెడ్డి, మాజీ సర్పంచ్లు విజయ్, మాజీ సర్పంచ్ ముంగి శివమారయ్య,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి, ఉన్నం చిన్నవీరయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల్వా చంద్రశేఖర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి ధర్మా రెడ్డి, జైపాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు శ్రీను ,చేకూరి వంశీ, మేరెడ్డి సులోచన, గడ్డం గోవిందరెడ్డి,కంపసాగర్ రంగారెడ్డి, సిద్ధనూర్ వెంకటేశ్వర్లు ,సోమవారిగూడెం గ్రామాపార్టీ అధ్యక్షులు చెరక శ్రీను,జూలకంటి విజయకుమార్ రెడ్డి,ఐతగోని మధు, అలుగుబెల్లి సందీప్ రెడ్డి ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొంగరాల జానయ్య ,ముడి పవన్ ,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,ఏవో ముని కృష్ణ,ఏఈవోలు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సీఈవో జానయ్య గౌడ్, గ్రామస్థులు,రైతులు,తదితరులు,పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



**చిట్యాల ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)** చిట్యాల పట్టణము నేరడ గ్రామంలో శ్రీ ఆండాళ్ శ్రీ అల్వార్ల సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో 58వ శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఆలయ అర్చకులు అర్చకతత్వంలో నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ నామ నామస్వరనతో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి. ఈ సందర్భంగా 1997.98సంవత్సరం సంబంధించిన పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అంబేద్కర్ నగర్ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు

### - వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు పానకం పంపిణి




**సూర్యాపేట టౌన్,ఏప్రిల్06(ప్రజాజ్యోతి):**శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో గల రామాలయంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో భక్తులకు పానకంను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సీతారాముల వారి కళ్యాణానికి వచ్చిన వందలాది మంది భక్తులకు పానకంను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.గత కొన్నేళ్లుగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రీజియన్సెక్రటరీ యమా సంతోష్, క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శబరినాథ్,ఐపీసీలు గుండా శ్రీధర్, పబ్బతి వేణుమాధవ్, మిర్యాల వెంకటేశ్వర్లు, చింత వెంకన్న,తల్లాడ కృష్ణమూర్తి,కందిబండ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### బిజెపి జెండాను ఆవిష్కరిస్తున్న మల్లెబోయిన వెంకటేష్ బాబు



**కోదాడ టౌన్, ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):** కోదాడ,భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ నివాసంలో పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భ ంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడంతోనే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుంది దీనికి నిదర్శనమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు పర్యాయాలుగా అవినీతి లేకుండా దేశంలో పాలన కొనసాగిస్తున్నారు రాబోయే రోజుల్లో తెలంగాణలో కూ డా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుంది అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ,కో కన్వీనర్ బోలిశెట్టి కృష్ణయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట నరసయ్య,సీనియర్ నాయ కులు నూనె సులోచన,వంగవీటి శ్రీనివాసం రావు,మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్,సత్యనారాయణ,కృష్ణ ప్రసాద్,జల్లా జనార్ధన్,మల్లెబోయిన వెంకటేష్ బాబు,పురుషోత్తం, నాగేశ్వరరావు,కి రణ్,సతీష్ ,రవి,నాగేంద్ర చారి,ఎడ్లపల్లి రామారావు,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దేవలమ్మ నాగారంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

- తిలకించేందుకు వచ్చిన భక్తులు
- హాజరైన ధర్మకర్తలు,నాయకులు ప్రజాప్రతినిధులు





**చౌటుప్పల్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి )** మండలం లోని దేవలమ్మ నాగారం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం లో శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ ఆవరణంలో శిల్పకళాశోభితమైన కళ్యాణ మండపంలో ఉదయం 11.30 గంటలకు తిరుకళ్యాణ మహోత్సవం ప్రారంభమై 12.30 వరకు స్వామవారి కళ్యాణ క్రతువు కొనసాగింది. సీతారా మాంజనేయ స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు దాచేపల్లి మనోహర్ గుప్త - విజయలక్ష్మి దంపతులు స్వామి వారికి తలంబ్రాలు పట్టు వస్త్రాలను సమర్పిం చారు. కల్యాణాన్ని లకించేందుకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.అభిజిత్ లగ్నం లో సీతారాముల కల్యాణం జరిగింది. రామల కమిటీ దాతల సహకారం తో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు, శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం కమిటీ, ఉత్సవ కమిటీ, బాల భక్త సమాజం సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కల్యాణ మహోత్సవం

- పలుచోట్ల కళ్యాణోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ దంపతులు





**మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):** శ్రీరామనవమిపర్వదినాన్ని పురస్కరించుకొనిఆదివారం నియోజకవర్గం లోని వాడవాడల సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. హిందువుల ఆరాధ్య దైవం సీతారాముల కల్యాణాన్ని ప్రతి ఏటా ఆనవాయితీగా అభిజిత్ లగ్న సుముహూర్తం లో సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా వేదమంత్రో చ్చారణల మధ్య నిర్వహిం చారు. కళ్యాణం ముగిసిన తర్వాత స్వామి వార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపు నిర్వహించారు. భక్తులు కనులారా దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు పానకం, వడపప్పు లను ప్రసాదంగా అందజేశారు. పలు గ్రామాలలో జరిగిన కళ్యాణ మహోత్సవం లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), మాధవి దంపతులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు,వివిధ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కనుల పండువగా రాములోరి కళ్యాణం..!

- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి
- భారీగా తరలివచ్చిన భక్తులు



**హాలియా,ఏప్రిల్6(ప్రజా జ్యోతి) :** పట్టణంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు కనుల పండువగా జరిగాయి.రాములోరి కళ్యాణం తిలకించేందుకు వచ్చిన పట్టణ ప్రజలు పులకించి పోయారు. ఆలయ ప్రాంగణమంతా శ్రీరామ నామ స్మరణతో మారుమోగింది. కళ్యాణానికి ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.ఆదర్శ దంపతుల దీవెనలు నియోజకవర్గ ప్రజల పైన కలకాలం ఉండాలని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవించేలా ఆ పుణ్య దంపతులు దీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు పొంది,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,డిసిసి కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్,రామాలయం చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు,పారిశ్రామికవేత్త చిట్టిప్రోలు యాదగిరి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు కుకడాల ఆంజనేయులు చేరుపల్లి ముత్యాలు,నేర్మటి వెంకటరెడ్డి, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకే స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**రామన్నపేట ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** రామన్నపేట మండల కేంద్రంలో స్వయంభు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ శ్రీ సీతారామ కళ్యాణ వేడుకలు మారేపల్లి రవికుమార్ ఆచార్యులు, వరదాచార్యులు, మరిగంటి సీతారామాచార్యులు ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణం యాగ్నికులు కృష్ణ చైతన్య చే హెూమము , కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించినారు, శ్రీ సీతా అమ్మవారి కి తులం పైచిలుకు పుస్తెలను అందచేసిన మిరియాల కవిత వెంకటయ్య , మిరియాల జయమ్మ రమేష్, కుటుంబ సభ్యులు అందజేసినారు, కళ్యాణం మహోత్సవ కార్యక్రమానికి మరియు పట్టువస్త్రాలు సహకారం గరక రాధిక సత్యనారాయణ కుటుంబ సభ్యులు అందజేసినారు,పట్టు వస్త్రాలు గోదాసు శిరీష పుదిరాజ్ అందజేసినారు , 90 మంది సభ్యుల నిధితో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినారు, కార్యక్రమంలో జిల్లా వెంకటేష్, నకరికంటి మొగులయ్య, జింకల ప్రభాకర్, రామిని రమేష్ సాల్విర్ అశోక్, బొడ్డు సాలయ్య,కోట సుధాకర్, ఊటుకూరు నరసింహ, జెవిఎన్ఎస్ మనీ, గోదాసు సుగ్రీవులు, పోతురాజు శంకరయ్య , కొమ్ము శేఖర్,గంగుల నరేందర్ రెడ్డి, సాల్వేరి లింగం, కమిటీ సభ్యుల కొంపెల్లి సుమలత సురేష్, రాపూల్ రాజశేఖర్, దూసుకెల్ల నరేందర్ రావు పారిజాత, ఎం కవిత,సోమ నరసింహ చారి, బైరగోని లక్ష్మణ్, పాండురంగ చారి, జింకల నరసింహ, కామిశెట్టి రాధా కిషన్, కాచం రమేష్, తాటికొండ సూర్యనారాయణ, లవణం వెంకటేష్,గంజి నరేష్, శీల నాగభూషణం, కొత్త మాస నవీన్, కొత్త మాస మధు, కొంపెల్లి నర్సయ్య, ఉప్పు శ్రీను, పెద్ద బోయిన మనీ, లవణం నరేందర్, గంగాపురం శంకర్, లవణం సాయి ,పాండురంగ చారి భక్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు.



**రామన్నపేట ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి.** బిజెపి పార్టీ 45 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ రోడ్డు మీద ఎస్బిఐ పాత ఏటీఎం సెంటర్లో మరియు మునిపంపుల,దుబ్బాక ఇంద్రపాలనగరం గ్రామాల్లో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి పతాక ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు మరియు కార్యకర్తలకు నాయకులకు పార్టీ అభిమానులకు పార్టీ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సమగ్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు భారతదేశాన్ని మరింత శక్తివంతంగా తీర్చు దిద్దుతున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య కటుకూరి బిక్షపతి సిందం లింగయ్య, కూనూరు సుధాకర్, యాదాసు లక్ష్మణ్, కొడారి వెంకటేష్ యాదవ్, రాజన్నగారి రమేష్, డోగిపర్తి భాస్కర్, కడగంచి జంగయ్య, నకిరేకంటి సుదర్శన్, గొరిగే బీరప్ప, మోటి బీరప్ప, రుద్రా గణేష్, గుండాల అంజయ్య, గుంటోజు కృష్ణమాచారి, బూడిద కిరణ్, సురివి హరిబాబు, కర్నాటి నరేష్ నేత, వడ్డేపల్లి శ్రీనివాస్, పొట్లపల్లి మురళి, క్యాస సత్యనారాయణ, కట్కూరి అరవింద్ ,కే.వేణుమాధవ్, బర్ల సాయికుమార్, బోడ యాదగిరి, గోరిగే బాలకృష్ణ, నకిరేకంటి రవి,వంగాల లక్ష్మణ్, గర్దాసు నాగేష్, పడాల చంద్రయ్య, శ్రీరాములు, జోగురమేష్, అనిల్, యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు

- అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం
- త్వరలో పిల్లాయిపల్లి కాలువ ద్వారా తాళ్ల వెల్లంల చెరువును నింపుతాం

**చిట్యాల ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి పిలాయిపల్లి కాలువ ద్వారా తాళ్ల వెల్లంల చెరువును నింపుతానని తెలిపారు.తాళ్ల వెల్లంల నుండి కిష్టాపురం వరకు తాళ్ల వెల్లంల నుండి నుండి ఇప్పర్తి వరకు రోడ్డు ఏర్పాటుకు అధికారులతో సమావేశం నిర్వహించి రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తాళ్ల వెల్లంల మాజీ సర్పంచ్ వడ్డేపల్లి శ్రీశైలం,మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య,బోడ స్వామి,అద్దేల లింగారెడ్డి,అద్ధెల నర్సిరెడ్డి,చికిలం మెట్ల సైదులు,శివ,జనగం అంజయ్య గౌడ్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

## - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**,హాలియా,ఏప్రిల్6(ప్రజా జ్యోతి** ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన 11 మందికి ఆదివారం హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాల్ లెటర్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత సన్మార్గంలో ప్రయాణించేందుకు పోలీస్ శాఖ ఉత్తమమైన ప్రయత్నాలు చేస్తుందని ఇందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా మెగా జాబ్ మేళా నిర్వహించి యువతకు ఆయా కంపెనీల్లో ఉపాధి పొందేందుకు అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా జీవనోపాధి కోసం ప్రయత్నాలు చేయడం ద్వారా జీవితంలో స్థిరమైన ఉపాధి సాధించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖను అభినందించాం ు. మెగా జాబ్ మేళాలో అనుముల మండలానికి చెందిన 11మంది యువతీ,యువకులు ఆ ఉద్యోగాలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే జైవీర్ మండలంలోని శ్రీనాథపురం గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయ వద్ద కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సిఐ జనార్దన్ గౌడ్ ఎస్ ఐ సతీష్ రెడ్డి పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం



## - కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి - లక్ష్మీ దంపతులు

**చౌటుప్పల్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి ) :** చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలు అర్చక స్వాముల ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తుల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి – లక్ష్మీ దంపతులు స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దంపతులకు శాలువా కప్పి శ్రీ సీతారాముల ప్రతిమలను అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన కళా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. దాతల సహకారంతో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పట్టణ పురవీధులలో సాయంత్రం శ్రీ సీతారాముల రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు – సంధ్యా దంపతులు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షులు డాక్టర్ రావుల మాధవరెడ్డి – వసంత దంపతులు, బడుగు మాణిక్యం, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, దాచేపల్లి ప్రకాష్, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల రవి, తూర్పాటి నరసింహ, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు, ఉబ్బు వెంకటయ్య, గుజ్జుల సురేందర్ రెడ్డి, మంచికంటి భాస్కర్, చిక్క నరసింహ, బత్తుల శ్రీశైలం, పోలోజు శ్రీధర్ బాబు, బోడిగె బాలకృష్ణ, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు మల్లేష్, సందగళ్ళ విజయ సతీష్, బాల్యం వెంకటాచలపతి, ఊడుగు శ్రీనివాస్, మొగుదాల రమేష్, బత్తుల విప్లవ్, దేప రాజు, తాడూరి పరమేష్, బడుగు శ్రీరాములు, వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మ, రోహిత్ మిశ్రా, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

**లక్కారం గ్రామంలో....**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం గ్రామంలో ఎంఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి – లక్ష్మీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ వేడుకలలో గ్రామ మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్, ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ దుబ్బాక శశిధర్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**కొయ్యలగూడెంలో...**

చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి ని పురస్కరించుకొని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు కొలను మధుసూదన్ – మాధవి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలలో దేవాలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతాంగానికి ఇచ్చిన ప్రభుత్వ హామీలను అమలు చేయాలి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్




**భూధాన్ పోచంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)** పట్టణ, మండలంలోని రైతాంగానికి వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని, ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం పోచంపల్లి పార్టీ కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం పట్టణ కమిటీ సభ్యురాలు బేతి కమలమ్మ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము 2024 వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయలేదని, యాసంగి పంట కోతకు వచ్చినా నేటికీ భూదాన్ పోచంపల్లి పట్టణం, మండలంలోని రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోవడం చాలా ధారణమని అన్నారు. రైతులు అనేక రకాలైన అప్పులు చేసి పంటకు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే మూసీ జల కాలుష్యంతో అనేక రోగాలతో సరిగా పంట పండగ, పండిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి ఎల్లక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వము పోచంపల్లి పట్టణ మండల రైతాంగ మీద ఎందుకు ఇంత వివక్షత చూపుతున్నది నర్సింహ ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము రాష్ట్రంలో కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని కానీ మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆ ప్రస్తావనేలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రుణమాఫీ కాని రైతులందరికీ రుణమాఫీ చేయాలని, నాణ్యతలేని కల్తీ విత్తన వ్యాపారాన్ని అడ్డుకొని నాణ్యత గల విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందించాలిని నర్సింహ సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, బెతి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా రాములోరి కళ్యాణ మహోత్సవం...

## శ్రీరామ నామ స్మరణతో మారుమోగిన దేవాలయాలు



**నాంపల్లి,ఏప్రిల్,06(ప్రజా జ్యోతి):**మండల వ్యాప్తంగా ఆదివారం శ్రీరామనవమి పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిపారు. వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోకంగా దాదాపు రెండు గంటల పాటు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం కనుల విందుగా... కమనీయంగా డప్పు చప్పుళ్ళతో నిర్వహించారు. శ్రీ రామ నామ స్మరణతో దేవాలయాలు మారుమోగాయి. అనంతరం స్వామివారికి మహిళలు కల్యాణోత్సవ పాటలు పాడి మంగళ హారతులు ఇచ్చారు. పలువురు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు ఉదయం నుంచి ఉపవాస దీక్షల, భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణోత్సవం ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాలలో కోలాటం నృత్యం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ కోరికలు తీర్చాలని ప్రార్థించి, ఆశీర్వాదాలు పొందారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం



**హుజూర్ నగర్, మార్చి 6 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని పలు దేవాలయాల్లో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయం లో ఫణిగిరి రామస్వామి గట్టి నందు గోవిందపురం ఆంజనేయస్వామి దేవాలయానందు అత్యంత వైభోపేతంగా కన్నుల పండగ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా దేవాలయ పూజారులు మంత్రి పుష్పములతో పూజ కార్యక్రమాలు నిర్వహించి అత్యంత వైభవ్వేతంగా కల్యాణాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు పోటెత్తి స్వామివారి కళ్యాణం తొలగించి అనంతరంతీర్థ ప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం శ్రీ సీతారాములను హనుమంతు వాహనంపై పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరగిరినాదుని రాఘవాచార్యులు, రంగబట్టా చార్యులు, మురళి చార్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జగదభిరాముని కళ్యాణ మహోత్సవం



**సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):**శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని 17వ వార్డు చింతలచెర్వులో మాజీ కౌన్సిలర్ బైరబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మంటపంపై అర్చకులు సునీల్ శర్మ రాములోరి కళ్యాణాన్ని జరిపించారు. మధ్యాహ్నం జీలకర్ర బెల్లం సీతారాములపై ఉంచి శ్రీరామ నామస్మరణల నడుమ మాంగల్యధారణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వార్డు ప్రజలు భారీగా తరలి వచ్చి సీతారాములను దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్, సుంకరి సైదులు, శివరాత్రి శ్రీను, కొడిదల బిక్షం,నగేష్, నాగరాజు,శంకర్, జానయ్య,సైదులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి రోజున వైన్సులు బంద్

## - బెల్ట్ షాపులు ఓపెన్ గ్రామాల్లో బెల్ట్ దందా




**గుండాల ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)** తాగేందుకు బుక్కడు నీళ్లు లేని గ్రామాలు ఉండొచ్చు,కానీ మందు దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేదు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మద్యం మత్తులో జోగుతున్నాయి. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఏప్రిల్ 6న వైన్ షాపులు మూసివేయాలని రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ రోజు మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, యాదాద్రి జిల్లా గుండాల మండలం లోని 20 గ్రామాలలో ఒక్కో గ్రామానికి సగటున 10 బెల్ట్ షాపులు దర్జాగా తమ దందాను కొనసాగిస్తునారని, వైన్స్ దుకాణాలు బందు చేసిన ఫలితం ఏముందని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి. గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అనుమతి పొందిన వైన్ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామాలలో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. మరోవైపు బెల్ట్ షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడటం లేదు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి బెల్ట్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ రామ నామస్మరణలతో మార్మోగిన గరిడేపల్లి

## వైభవంగా శ్రీ రామనవమి వేడుకలు







**గరిడేపల్లి,ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)**:శ్రీ రామనవమి వేడుకలు ఆదివారం మండలంలో అన్ని గ్రామాల్లో ఉత్సవాలు జరిగాయి.ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో శ్రీసీతారాముల కల్యాణం, రామ పట్టాభిషేకం తదితర కార్యక్రమాలను కమనీయంగా నిర్వహించారు.పండితులు చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలికారు.సాధారణంగా కల్యాణంలో రెండు సూత్రాలు ఉంటాయి.భక్త రామదాసు ఎంతో వాత్సల్యంతో తయారుచేసిన పతకాన్ని కూడా కలిపి మూడు సూత్రాలను సీతమ్మవారికి ధరింపజేయడం ఆనవాయితీ.కొన్ని గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్,ఓరుగంటి శ్రీనివాస్ దంపతులు,బండ నర్సిరెడ్డి, పాకాల పరమేష్, పగడాల లక్ష్మయ్య, ముచ్చర్ల గోపాలకృష్ణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి

## - ఉచిత వైద్య శిబిరంలో కెవిపిఎస్ నాయకులు




**మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):** పేదలకు మెరుగైన వైద్యం అందినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నిజమైన నివాళులు అని కె వి పి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండేటి శ్రీను, పాలడుగ నాగార్జున అన్నారు. జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని వినోబానగర్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దళిత,బడుగు, బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆ రాజ్యాంగమే నేడు అన్ని వర్గాలకు సంక్షేమం అంది స్తుందని గుర్తు చేశారు. సమాజంలో పేదలు అనేక రుగ్మతులతో ఇబ్బందులు పడుతున్నారని పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించి వారిని ఆదుకో వాలని వైద్యులను సూచిం చారు. అంబేద్కర్ సూచిం చిన మార్గాన్ని నేటి యువత ఆచరించాలని కోరారు. సామాజిక సేవ చేయాలని ఆలోచనతో యువత ముందుకు నడవాలని పిలుపు నిచ్చా రు. జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతోమంది పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందా లని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి పైగా వారికి ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేష్, సామా జికవేత్త డాక్టర్ జె రాజు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడవత్ రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకు లు రేమిడాల పరశురాము లు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, జనయేత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్,జై భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు దైదసత్యం,జై భీమ్ యూత్ అధ్యక్షులు గోలి సందీప్,ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు మాడుగుల శ్రీనివాస్ డాక్టర్లు ఈసం జానకిరా ములు,కోడి రెక్క వసంత, పొలిశెట్టి మమత,బాలాజీ నాగు,వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం



**సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)**:శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని 44వ వార్డులో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మంటపంపై రాములోరి కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు.మధ్యాహ్నం జీలకర్ర బెల్లం సీతారాములపై ఉంచి శ్రీరామ నామస్మరణల నడుమ మాంగల్యధారణ కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ వేడుకలకు వార్డు ప్రజలు భారీగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకు న్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 06,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం దుబ్బ తండ గ్రామంలో పండగపూట విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన మాలోతు బద్రు (60) విద్యుత్ షాక్కు గురై మృతి చెందాడు. రూరల్ ఎస్సై లక్ష్మయ్య కథనం మేరకు మృతుడు భద్రు శ్రీనివాస్ నగర్ గ్రామ శివారులోని మాలోతు బాలు పొలం వద్దకు పచ్చగడ్డి కోసేందుకు వెళ్ళాడు. పొలంలోని వ్యవసాయ బావి వద్దనున్న బోరు వద్ద గడ్డి కోస్తుండగా కొడవలి బోరు మోటర్ సప్లై అవుతున్న తీగకు తగలడంతో విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడు. అతని కోసం వెతుకుతున్న కుటుంబ సభ్యులకు బాలు పొలంలో చనిపోయి కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. వృత్తిని కుమారుడు మాలోతు లచ్చుసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

## అంబేద్కర్ నగర్ రామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)**:సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ రామాలయం నందు ఆదివారం శ్రీ రామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉదయం మూలవిరాట్టుకు అభిషేకం,విష్ణు సహస్రనామ పారాయణము,పూర్ణాహుతి,సుదర్శన హెూమం,ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం వేద పండితులు సీతారాముల కళ్యాణంను కన్నుల పండువగా నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గుండా శ్రీధర్,కార్యదర్శి ఉప్పల సత్యనారాయణ,కోశాధికారి మానస్ స్వర్ణ సింగ్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరాముడి కళ్యాణం



**మఠాపల్లి ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రజలందరు,రాముల వారి కళ్యాణంలో పాల్గొన్నారు.పురోహితుడు లక్ష్మీ నారాయణ ప్రవచిస్తూ,రాముని జీవితం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని,రామాయణాన్ని చదవడం అంటే, ప్రతి ఒక్కరు తమ జీవితాన్ని,తాము చదవడమే అన్నారు.రాముని ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరు ధర్మ మార్గంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గడ్డం వీరయ్య, జక్కుల గురవయ్య, కుక్కల నాగరాజు బైరి బాలు, బండి వెంకటరెడ్డి, కిసరి వెంకన్న, కాసాని వెంకన్న, కుక్కల కాశయ్య, మట్టపల్లి రవీందర్, తదితరుల పాల్గొన్నారు.

# పేదింట్లో సన్న బియ్యం సంబురం

## సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి )** : సన్న బియ్యం పథకం పేద కుటుంబాలకు వరమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో దళిత కుటుంబంతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు ఆదివారం ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేరాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూప్రభుత్వ అధిష్టానం నిర్ణయం మేరకు సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో ఎమ్మెల్యేలు, మంత్రులు భోజనం చేయాలన్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేయడం సంతృప్తినిచ్చిందన్నారు.పేదలకు రెండు పూటలా కడుపునిండా భోజనం పెట్టే పథకం తెచ్చిన ప్రభుత్వం ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో దొడ్డు బియ్యం పెట్టినప్పుడు దళారులు రైస్ మిల్లర్లు మాత్రమే బాగుపడేవారని, సన్నబియ్యం ద్వారా నిజమైన పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పండించేందుకు బోనస్ ఇస్తూ రైతులను ఇంకా ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ఎవరు ఎన్ని అపోహలు సృష్టించిన రానున్న రోజుల్లో ప్రభుత్వం చెప్పిన హామీలన్నీ నెరవేరుస్తుందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం



**మఠంపల్లి ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలంలోని కొత్త దొనబండ తండా, కాల్వపల్లి తండా గ్రామంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా అభయాంజనేయ దేవాలయం నందు పూజారులు ప్రసాద్, అప్పల్లయ్య చార్యుల ఆధ్వర్యంలో ఉత్సవా విగ్రహాలకు అభిషేకం,పూజలు నిర్వహించి,పల్లకిలో ఊరేగింపు చేసి,సీతారాముల కళ్యాణం నిర్వహించారు.అనంతరం మహ అన్నదానం చేశారు. ఉత్సావా విగ్రహాలను డప్పు వాయిద్యాలతో మహిళలు నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ఉత్సావా విగ్రహాలు దాతలు బానోతు భద్య జ్ఞాపకార్థంగా కుమారులు బానోతు మాంజ్య,బానోతు రూప్ల,పల్లకి దాత శ్రీరాముల బ్రహ్మచారి వారి కుమారులు,దేవాలయం గేటు దాత బానోతు హేమ,భరత్,నాగరాజు, బాలరాజు,భాను ప్రసాద్ లు బహుకరించారు. అన్నదానానికి, ఉత్సవా విగ్రహాలకు, పల్లకి, గేటు కు సహకరించిన ప్రతి ఒక్కరికి దేవాలయం కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బానోతు చంద్రు నాయక్, దేవాలయం చైర్మన్ బానోతు నాగరాజు,మాజీ సర్పంచ్లు బానోతు బాల నాయక్,మాలోతు సక్రు నాయక్,మాజీ ఎంపీటీసీ వీణా నాయక్,నాగు నాయక్,భరత్ నాయక్,దేశ్ పాండు నాయక్,దేవాలయం మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ రమేష్,సైదా,సోముడు, హనుము,భీముడు,రాజేష్ ,గ్రామానికి చెందిన ఉద్యోగులు, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహొత్సవం

**మఠంపల్లి ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మఠంపల్లి మండలం క్రింది తండ గ్రామంలో భూక్యా శ్రీకాంత్, సీతా దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహొత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మంటపంపై అర్చకులు నరసింహారావు రాములోరి కళ్యాణాన్ని జరిపించారు.మధ్యాహ్నాం జీలకర్ర బెల్లం సీతారాములపై ఉంచి శ్రీరామ నామస్మరణల నడుమ మాంగల్యధారణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ వేడుకలకు గ్రామ ప్రజలు భారీగా తరలి వచ్చి సీతారాములను దర్శించుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భూక్యా రాములు నాయక్,మాజీ సర్పంచ్లు భూక్యా నాగు నాయక్, భూక్య భరత్ నాయక్,గ్రామ పెద్దలు,మాజీ వార్డ్ నెంబర్లు,తదితరులు పాల్గొన్నారు



# కనుల పండుగ గా సీతారాముల కళ్యాణం

**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి)** శ్రీరామనవమి వేడుకల సందర్భంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి దంపతులు స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కళ్యాణ మహొత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా హాలియాలోని లక్ష్య పాఠశాలకు చెందిన విద్యార్థులు సీత, రాముడు, లక్ష్మణుడు, ఆంజనేయుడు, లవకుశుడి వేషధారణలో అలరించారు. అనంతరం విద్యార్థులకు పలువురు అభినందించారు. అదేవిధంగా మండల కేంద్రంలో స్వామివారి కళ్యాణం సందర్భంగా పందెం గుండ్లు లేపుట, మినుముల బస్తా మోయుట, మహిళల కోలాటం పోటీలు, జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించి అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు ఆంగోత్ భగవాన్ నాయక్, చవ్వా బ్రహ్మానందరెడ్డి, నాయకులు శాగం పెద్దిరెడ్డి, శంకర్ రెడ్డి, రాఘవరెడ్డి, గోవిందరెడ్డి, నాసర్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీను, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## పేదింట్లో భోజనం చేసిన ఆలేరు ఎమ్మెల్యే



**గుండాల, ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మాసాన్ పల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా దళిత కుటుంబంతో కలసి వారి ఇంట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఇంట్లో మహిళలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందిస్తున్న సన్నబియ్యం ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు ద్వప కృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహానీయుల జయంతి వేడుకలు జయప్రదం చేయండి"



**భువనగిరి,ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి)** ఈనెల 05 నుండి 14వ తేది అంబేద్కర్ జయంతి వరకు కొనసాగుతున్న మహానీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఆదివారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 19,32 వ వార్డులోని తారకరామనగర్, ఖిల దళిత కాలనీలతో పాటు భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో గోడ పత్రికను అవిష్కరించిన అనంతరం,సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ,భువనగిరి ప్రధాన అంబేద్కర్ చౌరస్తాలోని బాబా సాహెబ్ విగ్రహం వద్ద ప్రతి రోజు సాయంత్రం వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.మహానీ యుల జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరు భారీగా తరలిరా వాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో సిరిపంగ శివలింగం,ఇటికల దేవేందర్ మాదిగ,బర్రె నరేష్,కాకునూరి మహేందర్ మేడి కోటేష్,డాకూరి ప్రకాష్, నాగారం శంకర్,సిహెచ్ నాగులు,ఎండి మునీర్,బర్రె నగేష్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా రాములోని కల్యాణం....





**మోతె ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** అంగరంగా వైభవంగా మోతె మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండగగా నిర్వహించారు. మోతె,నాగయ్యగూడెం,నర్సింహపురం,రాయకుంటా తండాతో పాటు పలుగ్రావాలలో ప్రత్యేక పందిరిలతో అలంకరించి సీతారాముని కళ్యాణం వైభవంగా జరిపారు. పురోహితులు ఆధ్వర్యంలో రామునికి ఒడుగు ధరించి వేదమంత్రాలు నడుమ సీతారాముని కళ్యాణం కమనీయంగా.... రమణీయంగా నిర్వహించారు. సీతారాముని పందిర్ల వద్ద యువత జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి,టిడిపి రాష్ట్ర నాయకులు కోడె వాసుదేవరావు,బిజిపి మండల అధ్యక్షుడు శంకర్ నాయక్ ,కొండ లక్ష్మయ్యలు సీతారామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రములు సమరి ్పంచారు. కళ్యాణం అనంతరం అన్నదనాలు బెల్లం మిర్యాలతో తయారు చేసిన ద్రవాన్ని భక్తులు స్వీకరించారు. సీతారాముని కళ్యాణం ముగిసిన తదనంతరం డిజె సౌండ్ లతో మహిళల కోలాట ప్రదర్శనలతో శోభయాత్ర ఘనంగా చేపట్టారు. వేడుకలు సందర్భంగా జనసంద్రంగా మారాయి.

# కన్నుల పండువ గా మండల వ్యాప్తంగా సీతారాముల కల్యాణం




**మునగాల ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):-** మునగాలమండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో వేద మంత్రాల మధ్య కన్నులపండుగాగా రాములోరి కల్యాణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. మధ్యాహ్నం 11:45 గంటల ప్రాంతంలో భాజాభజంత్రీల మధ్య వేదమంత్రాల నడుమ వేద పండితులైన ఆలయ పూజారి కందాల పృథ్వీరాజ్, గ్రామ పూజారులు వారణాసి బుచ్చి రామయ్య, కిషోర్లు సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయం రమణీయంగా నిర్వహించారు. కళ్యాణం లో భాగంగా అమ్మాయి వారి వైపు స్థానిక ఎస్సై భూమగళ్ల ప్రవీణ్ కుమార్-అమిత దంపతులు, అబ్బాయి వారి శ్రీరామ్ కృష్ణ నీహార్- నాగసంతోషి దంపతులు పీటల మీద కూర్చొని కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమానికి వచ్చే భక్తులకు మునగాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు శక్తి గిరి భక్తులకు 1000 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.అనంతరం ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తోగాటి వేలాద్రి- హైమావతి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం స్వామివారిని గ్రామ పురవీధులలో తిరుగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దేవినేని. సీతారామయ్య, శాఖమూడి అప్పారావు,,కందిబండ సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మునగాల సహకార సంఘ సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు,కాసర్ల శ్రీనివాస్, కొలిశెట్టిబుచ్చి పాపయ్య వెనేపల్లి వీరబాబు, శెట్టి గిరి,కొమ్ము .ఈదారావు, గంధం సైదులు, దాసరి వెంకన్న, వంగవీటి గురుమూర్తి, తన్నీరు మాధవరావు, అనంతుల గురునాథం, గుండు నాగేశ్వరరావు, చెక్క కిషోర్ , చింతకాయల కోటి, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు .



# హత్యాయత్నానికి పాల్పడ్డ దోషులను కఠినంగా శిక్షించాలి

**-నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి.**



**మునగాల ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో శనివారం విద్యుత్ షాక్ కు గురైన గ్రామ మాజీ సర్పంచ్ ముస్కుల సైదిరెడ్డి ప్రమాద సంఘటనలో హత్యాయత్నం సైదిరెడ్డిని చంపాలనే కుట్ర దాగి ఉందా అనే విషయంపై స్థానిక పోలీస్ శాఖ వాస్తవాలను నెగ్గ తేల్చి తక్షణమే దోషులను గుర్తించి వారిని శిక్షించాలని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి డిమాండ్ చేశారు, ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఈ సంఘటనతో గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ వచ్చి సంఘటన ప్రదేశంలో తిరిగి వాస్తవాన్ని పసిగట్టలేకపోయిందని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి రాజకీయాలు ఘర్షణలు లేకుండా ప్రజలంతా శాంతియుతంగా ఇప్పటివరకు ఉన్నారని,గ్రామంలో ఇలాంటి సంఘటనలతో గ్రామంలో అశాంతి వాతావరణం తో రాజకీయ ఘర్షణలకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు.గ్రామంలో పోలీసుల రాకతో సమస్యత్మక గ్రామంగా ముకుందాపురం గ్రామం మండలంలో ఒక చర్చనీయ అంశంగా నేడు తెరపైకి రావడం అత్యంత బాధాకరమని, సంఘటనకు కారణమైన దోషులు ఎంతటి వారైనా రాజకీయాలకు అతీతంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనికోరారు.ఈ సంఘటనపై త్వరలో జిల్లా ఎస్పీ ,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి లను కలుస్తామని ఆయన తెలిపారు, గతంలో గ్రామంలో ఎలాంటి రాజకీయ ఘర్షణలకు లేవని, ప్రస్తుత పరిస్థితుల్లో వాస్తవాలు బయటికి తీసి దోషులను గుర్తించి కఠినంగా శిక్షించేంతవరకు గ్రామంలో ప్రజలంతా సహనంతో ఉండాలని వారు కోరారు. ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపాల్ రెడ్డి ,నాగరాజు, ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఓ వ్యక్తి గందరగోళం... ఇద్దరికి త్రీవ గాయాలు...

**-త్రిపురారం మండలంలోని కొణతాలపల్లి గ్రామ శివారులో కోమటిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి పై దాడి**

**-పోలీసుల అదుపులో నిందితుడు**

**నిడమనూరు, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):** నడి రోడ్డుపై నిలబడినావు అడిగిన కారణంగా మద్యం మత్తులో ఓ వ్యక్తి గందరగోళం సృష్టించి కల్లు గీసే కత్తితో దాడి చేశాడు. దీంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలైయ్యాయి. ఈ సంఘటన మండలంలోని కొణతాలపల్లి గ్రామ శివారులో ముకుందాపురం- తిప్పర్తి రోడ్డులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఆదివారం గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలంలోని కంపసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొమటిగూడెం గ్రామానికి చెందిన నూకల ఉపేందర్ రెడ్డి నల్లగొండ మహేంద్ర షోరూంలో, ప్రస్తుతం స్వరాజ్ ట్రాక్టర్ షోరూంలో జనరల్ మేనేజర్ గా పని చేస్తు నల్లగొండలో నివాసం ఉంటున్నారు. శనివారం సెలవు ఉండడంతో తన ఇద్దరు పిల్లలతో పాటు తన పాటు పని చేసే మునుగోడు రాము అనే వ్యక్తితో కలిసి తన సొంత గ్రామానికి కొమటిగూడెంకి వచ్చారు. తిరుగు ప్రయాణంలో సాయంత్రం సమయంలో కొణతాలపల్లి గ్రామం ఊరి చివరలో కల్లు అడ్డ వద్ద జక్కల సైదులు అనే వ్యక్తి రోడ్డుపై పడుకోవడంతో కారు పోవడానికి వీలు కాలేదు. నూకల ఉపేందర్ రెడ్డి సదరు వ్యక్తిని రోడ్డుపై పడుకోవడం ఏంటని పక్కకు జరగమని అనడంతో ఆవేశంతో ఉపేందర్ రెడ్డిపై దాడి చేశారు. అదే సమయంలో కల్లు గీత కార్మికుడు అక్కడకు రావడంతో ఆయన వద్ద ఉన్న కల్లుగీత కత్తి తీసుకొని దాడి చేశాడు. ఆ సమయంలో కారులో ఉన్న రాము వచ్చి అడ్డు పడడంతో కత్తితో రాముపై కూడా ఆవేశంతో ఉపేందర్ రెడ్డిపై దాడి చేశారు. అదే సమయంలో కల్లు గీత కార్మికుడు అక్కడకు రావడంతో ఆయన





వద్ద ఉన్న కల్లుగీత కత్తి తీసుకొని దాడి చేశాడు. ఆ సమయంలో కారులో ఉన్న రాము వచ్చి అడ్డు పడడంతో కత్తితో రాముపై కూడా దాడి చేశారు. పిల్లలు కూడా కారులోంచి కిందకు దిగడంతో భయబ్రాంతులకు గురి కావడంతో స్థానికులు గమనించి పిల్లలను కారుతో కూర్చోబెట్టారు. దీంతో నూకల ఉపేందర్ రెడ్డి, రాము వ్యక్తి కత్తితో దాడి చేయడంతో ఇద్దరికి తీవ్రంగా గాయాలైయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు అడ్డుపడి 100 నెంబరు ఫోన్ చేశారు. పోలీసులు అక్కడకు చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కత్తి దాడిలో గాయపడిన నూకల ఉపేందర్ రెడ్డి, రాము నల్లగొండలో ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఉపేందర్ రెడ్డిపై దాడి సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు సంఘటన స్థలం వద్దకు చేరుకొని దాడి చేసిన వ్యక్తిని కొట్టడంతో గాయాలు అయినట్లు సమాచారం. బాదితుడిని భార్య నూకల కవిత త్రిపురారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ ఫిర్యాదు విషయంపై పోలీసులను ఫోన్ లో సంప్రదించగా స్పందించలేదు.

## ఘనంగా బి జె పి ఆవిర్భావ దినోత్సవం



**గుండాల ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో,భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా గుండాల మండలంలో బి జె పి కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి గుండాల మండల ప్రధాన కార్యదర్శిలు పింగళి విజయభాస్కర్ రెడ్డి ,నిమ్మల అవినాష్ రెడ్డి ,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి, జక్కుల రామచంద్రు,బీజేవైఎం గుండాల ప్రధాన కార్యదర్శి తోటకూరి శ్రీకాంత్ యాదవ్,కార్తీక్ యాదవ్ ,వెంపటి సురేష్, ఆవుల సాయి తేజ పలువురు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలవరంలో 17 ఏళ్లుగా నిర్విరామంగా శ్రీరామనవమి వేడుకలు

**ఆంజనేయ యూత్ ఆధ్వర్యంలో కనుల పండుగగా రాములోరి కళ్యాణం**

**కళ్యాణ మహోత్సవానికి పోటెత్తిన జనం**

**కళ్యాణాన్ని తిలకించి తరించిపోయిన భక్తజనం**

**ఘనంగా భక్తులకు అన్నదానం**

**సహకరించిన గ్రామ పెద్దలు,యువకులు**



**అనంతగిరి, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి):**అనంతగిరి మండల పరిధిలోని పాలవరం గ్రామంలో గల అంకుమాంబ ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఆంజనేయ యూత్ ఆధ్వర్యంలో,భక్తజన సందోహం లో కన్నుల పండుగగా నిర్వహించారు.సీతారాములోరిని పల్లకిలో డీజే చప్పుల్లు,కోలాటాల కోలాహలం మధ్య స్టేజ్ మీదకు తీసుకొచ్చారు.కళ్యాణాన్ని తిలకించడానికి గ్రామంలోని భక్తులు పోటెత్తారు.వేద పండితులు వేదమంత్రోచ్ఛారణల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహో త్సవాన్ని భక్తులు తిలకించి ధన్యులయ్యారు.గత 17 ఏళ్లుగా నిర్విరామంగా కానీ విని ఎరుగని రీతిలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహి స్తున్నారు .కళ్యాణం అనంతరం భక్తులకు దాతల సహకారంతో కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎద్దలు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ డ్యాం వద్ద మరోసారి అగ్ని ప్రమాదం

**నిడమనూరు, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి)**ఃనాగార్జునసాగర్ డ్యాం పరిధిలో మరోసారి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం సమయంలో ఎర్త్ డ్యాం దగ్గర ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. మంటలు ఆర్పే సమయానికే ఎర్త్ డ్యాం మీద ఉన్న సీసీ కెమెరాలు వైర్లు మంటల్లో కాలి బూడిద య్యాయి. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా కొద్ది రోజుల క్రితం నాగార్జున సాగర్ మెయిన్ ఎర్త్ డ్యాం వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో చెట్లతో పాటు కొంత మేర సామాగ్రి ధ్వంసం అయ్యింది. అలాగే ఫిబ్రవరిలో కూడా రెండు సార్లు డీఫారెస్ట్ ఏరియాలో అగ్ని ప్రమాదాలు సంభవించాయి. నాగార్జున సాగర్ డ్యాం పరిధిలో వరుస అగ్ని ప్రమాదాలు సంభవిస్తుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు

## పెద్ద మునిగల్ గ్రామములో పేదలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవం.

**దేవరకొండ, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం కార్యక్రమంను దేవరకొండ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రధాత, నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నేడు నేరడు గమ్మ మండలం , పెద్ద మునిగల్ గ్రామ పంచాయతీ లో డీలర్ పుట్టపాక మురళి కృష్ణ నిర్వహిస్తున్న షాప్ లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెద్ద మునిగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని లబ్ధి దారులకు సన్నబియం పంపిణి చేశారు . అలాగే వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకొరకు సన్నబియ్యం పథకం తెచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోతి యుగంధర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.